# గేట్వే బైబిల్ అకాడమీ 18 మార్చ్ 2015 – 3 వ వారం

**క్రైస్తవ నాయకత్వం - దేవుని పిలుపును గుర్తించడం ఎలా? (మొదటి భాగం)**

**పరిచయం**: క్రైస్తవ నాయకత్వం అనే అంశం లోని 1 మరియు 2 వారాల్లో క్రైస్తవ నాయకత్వపు సహజమైన లక్షణాలు గురించి చూశాము. క్రైస్తవ నాయకత్వం యొక్క ముఖ్య కోణాన్ని కొంచెం విశాలంగా పరిశీలించాం. ఇప్పుడు క్రైస్తవ నాయకత్వంలో కొన్ని విశేషమైన లేక ప్రత్యేకమైన విషయాలను గమనిద్దాం. మొట్టమొదట, నీపై దేవుని పిలుపును గుర్తించడం అనేది అవసరం. ప్రస్తుతం నీవు దేవునికి చేసేదే కొనసాగించాలి అనేది దేవుని చిత్తం కావొచ్చు, కాని కొన్నిసార్లు కొత్త వాటిలోనికి ప్రవేశించడం అవసరమేమో అని అనుకునే పొరపాటు చేయడం చాల సులభం. ఏదైనప్పటికీ, దేవుని పిలుపును ముందు గుర్తించడం చాల ముఖ్యమైనది.

మొట్టమొదట, పశ్చాత్తాపపడి, యేసు క్రీస్తు ప్రభువు నందు విశ్వాసం వుంచి, దేవుడు ఇచ్చే రక్షణను పొందటం అనేది దేవుని యొక్క ప్రాధమిక పిలుపు. అటుపిమ్మట, దేవుణ్ణి సేవించడం రెండవ పిలుపుగా అనుకోవచ్చు. మన మొత్తం జీవితాలతో ఒక్కొక్కరు అనేక విధాలుగా దేవుణ్ణి సేవిస్తాం. రోమీయులకు 12:1-2 లో మనలను నరకం నుండి పరలోకం కొరకు కాపాడిన దేవుని దయ, కృపలకు స్పందిస్తూ, దేవునికి మన జీవితాలను 'సజీవ యాగాముగా' సమర్పించుకోవాలి అనే దేవుని వాక్యం మనకు గుర్తు చేస్తుంది. ఆ స్పందనకు భాగంగా, నువ్వు మరియు నేను దేవుణ్ణి ఒక ప్రత్యేకమైన మరియు అపూర్వమైన విధంగా సేవించడానికి దేవునిచే పిలువబడ్డాం.

"మనకనుగ్రహింపబడిన కృపచొప్పున వేర్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణముచొప్పున ప్రవచింతము;పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పనికలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించు వాడు సంతోషముతోను పని జరిగింపవలెను." - రోమీయులకు 12:6-8

కనుక, నాయకత్వం దేవునిచే ఇవ్వబడిన ఒక కానుక, ఏ ఏ స్థాయిలో అభ్యాసమైనదైనా సరే. దేవుడు ఎవరిని పిలుస్తారో, ఏ రకమైన నాయకత్వంలో నిలబెడతారో అన్నది తరచు చాల ఆశ్చర్యపరుస్తుంది. దేవుడు పిలిస్తే, ఆ వ్యక్తిని సిద్ధపరిచి వుంటారు అనేది మనం గుర్తుపెట్టుకోవాలి, అది ఒక పరిస్థితి కొరకైనా, లేక ఒక కాలం వరుకైనా, లేక జీవితాంతం చేసే ఒక పరిచర్య అయినా కావొచ్చు. ఒకరి నేపథ్యం మరియు అనుభవం వేరే విధంగా సూచిస్తున్నా, దేవుడు వారినే పిలువవచ్చు. గొర్రెల కాపరి అయిన దావీదును ఇశ్రాయేలు రాజుగా దేవుడు పిలుచుకుంటాడు అని ఎవరైనా ఊహించగలరా? దావీదు యొక్క నేపథ్యం, అనుభవం వేరే విధంగా సూచిస్తుంది. ఎందుకంటే, అతను చక్రవర్తుల వారసత్వం వున్నవాడు కాదు లేక రాజభవనాలలో చదువుకున్న వ్యక్తి కాదు. అతను బెత్లెహేములో కేవలం ఒక గొర్రెల కాపరి, 7 గురిలో చిన్నవాడు. మన దేవుడు, ఆశ్చర్యకార్యాలు చేసే దేవుడు.

కాని నీవు దేవుని యొక్క పిలుపును గుర్తించడం ఎలా?

**మీరు ఏ "SHAPE "(ఆకారం) కు చెందినవారు?**

ఈ వారంలో మరియు వచ్చే వారంలో, ఈ అంశంలోని వివిధ కోణాలను మనం చూడబోతున్నాం. "SHAPE " అనే కూర్పు పదం పై మొదట మనం దృష్టి పెడదాం. Rick Warren వ్రాసిన "సంకల్ప సిద్ధ జీవితం" (a purpose driven life ) అనే పుస్తకం ద్వారా ఇది పరిచయమైంది. "SHAPE" అనగా సంక్షిప్తంగా 1. ఆత్మీయ వరాలు (Spiritual gift) 2. హృదయం (Heart) 3. సామర్ధ్యాలు (Abilities) 4. వ్యక్తిత్వం (Personality) 5. అనుభవం (Experience). మీ "SHAPE " ఏమిటి? దీన్ని సాధన చేస్తే మీకు సహాయపడవచ్చు.

1. **ఆత్మీయ వరం**: మొట్ట మొదట ఆత్మీయ వరం "అయినను ఒకడొక విధమునను మరి యొకడు మరియొక విధమునను ప్రతి మనుష్యుడు తన కున్న కృపావరమును దేవునివలన పొందియున్నాడు." 1 కొరింథీయులకు 7:7 . దేవుడు తన సార్వభౌమత్వంలో, ఈ ఆత్మీయ వరాలను తన సంఘానికి అందజేసియున్నారు. దీనికి వయస్సు లేక ఎంతకాలంగా క్రైస్తవుడుగా వున్నావు, అనేవి అప్రస్తుతం. క్రొత్త నిభందనలో ఈ ఆత్మీయ వారాల జాబితా ఒకటి వుంది. ఇవి మాత్రమే కాకుండా, ఇంకా కొన్ని ఈ జాబితాకి జోడించవచ్చు అని ఖచ్చితంగా నేను భావిస్తున్నాను.

   ఒక క్రమంలో చూస్తే: పరిపాలన (1కొరింథీయులకు 12:28), అపోస్తులత్వం – మార్గదర్శికి ఇది సమానమైనది (ఎఫెస్సీయులకు 4:11), ఆత్మల వివేచనా (1 కొరింథీయులకు 2:10), సువార్తీకుడు (ఎఫెస్సీయులకు 4:11), ప్రోత్సాహం (రోమీయులకు 12:8), విశ్వాసం (1 కొరింథీయులకు 2:9), దాతృత్వం (రోమీయులకు 12:8), స్వస్థత (1కొరింథీయులకు 12:9,28), సహాయం (1కొరింథీయులకు 12:28, రోమీయులకు 12:7), భాషల అర్ధం చెప్పు వరం (1కొరింథీయులకు 12:10), జ్ఞానం (1కొరింథీయులకు 12:8), దయ (రోమీయులకు 12:8), అద్భుతములు (1కొరింథీయులకు 12:10,28), కాపరి (ఎఫెస్సీయులకు 4:11) , ప్రవచనం (1కొరింథీయులకు 12:10, రోమీయులకు 12:6), నాయకత్వం / పాలన (రోమీయులకు 12:8), భోధ (రోమీయులకు 12:7), భాషలు (1కొరింథీయులకు 12:10), వివేకం (1కొరింథీయులకు 12:8).

   పరిశుద్ధాత్మ ద్వారా క్రైస్తవులకు ఇవ్వబడిన ఈ వరాల గురించి విశాలంగా చర్చించడానికి మనకు సమయం చాలదు. ఇవి కొన్ని వరాలు మరికొన్ని వరాలతో కలిసి ఉండవచ్చు. క్రైస్తవ నాయకత్వంలో కొన్నిసార్లు, అనేకమైన ఆత్మీయ వరాలు కలిసి ఒక అందమైన విధంగా ఉపయోగపడతాయి. గమనించండి అపోస్తులుడైన పౌలు వ్రాస్తూ " కృపావరములు నానావిధములుగా ఉన్నవి గాని ఆత్మ యొక్కడే.

మరియు పరిచర్యలు నానావిధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే." (1కొరింథీయులకు 12:4-6,11)

దేవుడే, తన పరిశుద్ధాత్మ ద్వారా ఇచ్చువాడుగా ఉన్నాడు గనుక ఏ ఒక్కరు అతిశయించకూడదు. ప్రాంతీయ సంఘానికి అవసరమైన ప్రకారం, దేవుడు ఈ ఆత్మీయ వరాలను ఎవరికి అనుగుణంగా వారికి పంచి ఇస్తారు. ఇంకా లోతుగా చూస్తే, దీని ఉద్దేశ్యం ప్రాంతీయ సంఘం కట్టడం కొరకే కాని 'చూడు నేను ఎంత మంచి వ్యక్తినో' అనే దాని కోసం కాదు. సేవకోసమే కాని హోదా కోసమో లేక స్థాయి కోసమో కాదు, దేవుని మార్గాలలో దేవుని సంఘం ఎదగడానికే ఈ ఆత్మీయ వరాలు ఇవ్వబడ్డాయి.

నాయకుల ఎదుగుదల (Growing Leaders) అనే పుస్తకంలో James Lawrence (జేమ్స్ లారెన్స్), ఆత్మీయ వరాలను నాలుగు విధాలుగా గుర్తించడం సూచించారు.

**వెనుకకు చూడడం**: ఇప్పటి వరకు నీ క్రైస్తవ జీవితంలో, ఒక క్రైస్తవుడుగా ఏమి చేయడం నీకు ఆనందాన్నిచ్చింది? ఏది నిన్ను ఉత్తేజపరిచింది? సంఘంలో నీవు చేసే ఏ పని గురించి ఇతరులు అనుకూలమైన మంచి అభిప్రాయం వెల్లడి చేస్తున్నారు? బహుశా, అన్నింటికంటే, చాల ప్రాముఖ్యంగా, దేవుని ఆశీర్వాదాలు లేక ఫలభారితంగా వుండటం నీవు చూశావు?

**అంతరంలో చూడడం**: దేని గురించి ఎక్కువ మక్కువ అనుభూతిని నీవు పొందుతావు? యేసు ప్రభువుకు ఉత్తమంగా సేవించుట ఎలా అని ఆలోచించినప్పుడు, ఏది నీ ధ్యాశ లేక ఆశక్తిని అందుకొంటుంది?

**బయటకు చూడడం**: ఇతరులు ఎం చెప్పారు? నీకు నమ్మకమున్న వాళ్ళ అభిప్రాయాల్ని పరిగణలోనికి తీసుకుంటే, వారు నీకున్న ఆత్మీయ వరాన్ని గుర్తించారా?

**చుట్టూ చూడడం**:నీ ప్రాంతీయ సంఘంలో వున్న అవసరతలు, అవకాశాలు ఏమిటి? నీ ప్రాంతీయ సంఘంలో ఉన్న పరిచర్యలలో ఒకటి ఎంచుకోవాల్సి వస్తే, ఏ పరిచర్యను నీవు ఎంచుకుంటావు?

ఈ నాలుగు ఎంపికలు ఒక మార్గదర్శకులు మాత్రమే గాని, ఖచ్చితంగా ఒక ధృడమైన శాసనాలు కావు. కాని ఇవి నీ ఆత్మీయ వరాలను గుర్తించడానికి ఉపయోగపడటానికి ఏర్పరచబడినవి మాత్రమే.

2. **హృదయం**: SHAPE అనే కుర్పులోని తరువాత పదం "హృదయం". ఒక క్రైస్తవుడుగా యేసు ప్రభువుకు మరియు ఆయన సంఘమునకు సేవ చేయడం గురించి నీ హృదయంలో వున్న ఆలోచన ఏమిటి? దేని గురించి నీకు మక్కువ ఎక్కువ? మంచం మీద నుండి ప్రొద్దున్నే లేవడానికి నీకు ఆశక్తి కలిగించేది ఏమిటి? నీకు ప్రేరణ కలిగించేది ఏమిటో అందులోనే నీ హృదయం ఉన్నది. కేవలం 'ఝుమ్మనుట లేక అది

చేయుటయందు అత్యంత ఆశక్తి కలుగుట' అనే సమకాలీన అర్థంకంటే ఇది ఇంకా లోతైన భావన. అసౌకార్యానికి మరియు శ్రమకు అవకాశం ఉన్నప్పటికీ దేనికి నీవు కట్టుబడి ఉంటావో, అదే నీ హృదయ స్థితి. నీ హృదయంతో సమ్మతించి, ఏ పని లేక అంశం నిన్ను లాగినట్లు అనిపిస్తుందో దాన్ని తెలుసుకోవటం ప్రాముఖ్యమైనది. ఇద్దరికి, అవసరంలో ఉన్న వారికి సహాయపడే పరిచర్యలో నిమగ్నమవ్వాలనే హృదయం ఉండొచ్చు. కాని దాన్ని ఇంకా లోతుగా చేదిస్తే, ఒకరికి వ్యసనాలతో భాధపడే వారికి సహాయపడటం పై మక్కువ, ఇంకొకరికి నిరుద్యోగంతో బాధపడే వారికి సహాయపడటం పై మక్కువ ఉండొచ్చు. నీ హృదయంలో ఏముంది?

3. **సామర్థ్యాలు** : SHAPE అనే కుర్పులోని మూడవ పదం "సామర్థ్యాలు". దేనిలో నీవు సహజంగా రాణించగలవో, నిన్ను నీవే ప్రశ్నించుకో. ఏది చేయకుండా ఆగలేవు అనే దాని గురించే గాని, ఏమి చేయగలవు అనే దాని గురించి కాదు. అదే నీకు సహజంగా లేక స్వాభావికంగా ఉన్నది లేక ఇవ్వబడింది.
4. & 5: **వ్యక్తిత్వం మరియు అనుభవం**: కుర్పులోని ఆఖరి పదాలు వ్యక్తిత్వం మరియు అనుభవం. నీ వ్యక్తిత్వం కూడా ఇందులో ఒక భాగం. నిర్ణయాలు తీసుకోవడానికి నీవు ఎప్పుడు తర్కించే వ్యక్తివి కావొచ్చు, లేక బహుశ నీకు కలిగే అనుభూతులను ఆధారం చేసుకొని నీవు ఆలోచించే వ్యక్తివి కావొచ్చు. ఎవరైనా దోచుకోబడితే, నీవు ఫోనులో వారితో ఎలా స్పందిస్తావో ఊహించుకో. నీవు అడిగే మొదటి ప్రశ్న 'పోలీసులకు చెప్పావ? లేక 'నీ తలుపుకు క్రొత్త తాళాన్ని పెట్టనా? కావొచ్చు. ఇంకొకరు 'నీవు బాధపడ్డావా?' లేక 'నిన్ను ఓదార్చడానికి ఎవరైనా ఉన్నారా?' అని అడుగవోచ్చు. ఇద్దరికీ మనఃస్పూర్తిగా ఆ వ్యక్తికి సహాయం చేయాలనే ఉద్దేశ్యం వుంది, కాని ఇద్దరు వేరు విధాలగా దాన్ని వ్యక్తపరిచారు. మొదటి వ్యక్తి ఎక్కువ ఆచరణాత్మక సహాయం, రెండవ వ్యక్తి ఎక్కువ బావోద్వేగా ఆదరణ ఇవ్వడం మనం చూస్తాం. కనుక నీ వ్యక్తిత్వం నీకు ఇవ్వబడిన వరాన్ని కూడా సూచించవచ్చు. అలానే నీ అనుభవానికి కూడా ఇందులో పాత్ర వుంది. నీ జీవితంలో ఇప్పటివరుకు సంభవించిన మంచి మరియు చెడు అనుభవాల కలయిక నీకు మాత్రమే ఒక ప్రత్యేకమైన, అపూర్వమైన జీవిత అనుభవం. నీ అనుభవమే వివిధ స్థాయిల వరుకు నీకు ఒక రూపాన్ని ఇచ్చింది. Aldous Huxley వ్రాస్తూ 'నీకు ఏం సంభవించిందో అనేది నీ అనుభవం కాదు గాని నీకు సంభవించిన దానితో నీవు ఏమి చేస్తున్నావు అన్నదే' అని చెప్పెను. Rick Warren సూచిస్తూ 'ఏ అనుభవం అయితే నీకు జీవితంలో అత్యంత భాద లేక విచారం కలిగించిందో...అలాంటి అనుభవాలనే ఇతరులకు సహాయపడటానికి దేవుడు వాడుకుంటాడు ' అని చెప్పెను.

**నీ ఆకారం ఏమిటి?**

ఇది ఒక మంత్రం వేస్తే జవాబును ఉత్పత్తి చేసే సూత్రం గా ఉద్దేశ్యించబడినది కాదు. కాని నీ జీవితంపై ఉన్న దేవుని పిలుపును తెలుసుకోవడానికి ఇది ఒక మార్గాదర్శికగా ఉపయోగపడుతుంది అని నేను నమ్ముతున్నాను. పిలుపులో

దేవుని వాక్యం యొక్క పాత్ర ఒక పునాది వంటిది, అది ఈ కూర్పులో లోటు గా లేక లోపంగా వున్నట్టు నేను భావిస్తున్నాను. దేవుడు ఒక క్రైస్తవ నాయకునిగా నిన్ను పిలుచుకుంటే, తన వాక్యం నుండి నిన్ను పిలుస్తాడు. కీర్తనాకారుడు చెప్తూ 'నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది." కీర్తనలు 119:105

**క్రీస్తు ప్రభువు యొక్క పిలుపు:**

క్రీస్తు తన జీవితంపై ఉన్న దేవుని పిలుపును ఏ విధంగా గుర్తించారు? యేసు క్రీస్తు ఈ భూమిపై ఉన్నప్పుడు పరిపూర్ణ మానవుడుగా వున్నాడు గనుక, ఆయన నుండి మనం నేర్చుకోవచ్చా? నిశ్చయంగా నేర్చుకోవచ్చు. ఎందుకంటే యేసుకంటే గొప్ప ఉదాహరణ లేదు కాబట్టి. యేసు ప్రభువు యొక్క పుట్టుక వృతాంతం మరియు 12 ఏళ్ళ వయస్సులో దేవుని ఆలయంలో ఆయన పాత్ర మినహాయిస్తే, ఆయన జీవితంలోని మొదట 30 ఏళ్ళు నిగూఢమై వున్నది. అయినప్పటికీ ఆయనకున్న పిలుపుకు తగినట్టు ఆయన ఎదగడాన్ని మనం అవగాహన చేసుకోవచ్చు. యేసు పుట్టినప్పుడు వివిధమైన నామాలు మరియు బహుమతులు ఆయనకివ్వబడ్డాయని మనందరికీ తెలుసు - వాటికి ఏదో ఒక ప్రాధాన్యత ఖచ్చితంగా ఉన్నట్లు మనం గమనించవచ్చు. మరియా మరియు బహుశ యోసేపు (ఈయన గురించి మనకు చాల తక్కువ తెలియజేయబడినప్పటికి), ఖచ్చితంగా యేసు ప్రభువుకు అసాధారణమైన మార్గాల్లో మరియు మానవాతీతమైన ప్రారంభాలతో పెంచి ఉండవచ్చు. ఆయనకు అనేక ప్రాముఖ్యమైన నామాలు ఇవ్వబడ్డాయి. 'యేసు' అనగా 'రక్షకుడు' (మత్తయి 1:21). 'ఇమ్మానుయేలు' అను నామమునకు 'దేవుడు మనకు తోడు' (మత్తయి 1:23). యేసు పుట్టినప్పుడు బహుమతులుగా జ్ఞానులచే ఇవ్వబడిన బంగారం, సాంబ్రాణి, బోళములు..రాజరికం, యాజకత్వం మరియు త్యాగాలను సూచిస్తుంది (మత్తయి 2:11). బెత్లెహేము దగ్గర పొలములో ఉన్న గొర్రెల కాపరులకు ప్రభువు దూత ప్రత్యేక్షమై యేసు యొక్క మరికొన్ని నామాలను బయలుపరుచుట మనం లూకా సువార్తలో గమనించవచ్చు. తరువాత గొర్రెల కాపరులు చెప్పిన ఈ మాటలన్నియు మరియ 'తన హృదయములో తలపోసికోనుచు భద్రము చేసికొనెను' (లూకా 2:19) మరియు ఖచ్చితంగా ఈ మాటలన్నియు తరువాత కాలంలో యేసుకు మరియ చేరవేసి ఉండవచ్చు. 'రక్షకుడు' మరియు 'ప్రభువైన క్రీస్తు' అనే నామాలతో శిశువైన యేసు వర్ణించబడ్డారు (లూకా 2:11)

కనుక తప్పకుండ యేసు తనకున్న పిలుపు యొక్క అవగాహన తోనే పెరిగి ఉండవచ్చు. లూకా సువార్తలో, యేసు తన 12 ఏళ్ళ వయస్సులో దేవుని ఆలయంలో ఉన్నప్పుడు, తన కోసం వెదకుతున్న తల్లిదండ్రులతో 'మీరేల నన్ను వెదకుచుంటిరి? నేను నా తండ్రి పనుల మీద నుండవలెనని మీరెరుగారా?' (లూకా 2:49) అని చెప్పడం మనం చూస్తాం. పాత నిభందనలో మనం చదువుకున్న పెద్ద చేప చేత మ్రింగి వేయబడిన యోనా యొక్క సమాధి ఉంచబడిన స్మశానం, యేసు పెరిగిన నజరేతుకు ఎంతో దూరంలో లేదు. బహుశ యేసు, తన బహిరంగ పరిచర్య ప్రారంభించక ముందు, తాను పనిచేసే రోజుల్లో, ఎప్పుడైనా యోనా సమాధి వద్దకు సంచరించి, యోనా తనకున్న

పిలుపునుండి ఏ విధంగా పారిపోయాడో అనే దాన్ని తలంచి ఉండవచ్చు. యేసు తనకివ్వబడిన పిలుపులో నమ్మకంగా నిలిచే వున్నారు.

తాను రక్షింపబోవు ప్రజల మధ్యలో బాప్తీస్మం పొందుట ద్వారా, యేసు తనను తాను వారి మధ్యన గుర్తింపు పొందుట చేత, తన పిలుపు ధ్రువీకరించబడింది. అప్పుడు వరుకు వ్యక్తిగతంగా ఉన్నప్పటికీ , ఇది తన బహిరంగ పరిచర్యకు ఒక ఆరంభం వంటిది. తండ్రి అయిన దేవుడు, యేసు  బాప్తీస్మం సమయంలో కుమారుని పిలుపుని ఆకాశం నుండి, 'నీవు నా ప్రియ కుమారుడవు, నీయందు నేనానందించుచున్నాను' (మార్కు 1:11) అనే మాటల ద్వారా నిర్ధారించడం చూస్తాం. అదే సమయంలో ఈ నిర్ధారణ, పరిశుద్ధాత్మ పావురమువలె యేసు మీదకు దిగివచ్చుట ద్వారా ముద్ర వేయబడటం జరిగింది. కనుక యేసుకు తన పిలుపు తెలుసు, మరియు అది తన పరలోకపు తండ్రి చేత ధ్రువీకరించబడింది. అయినప్పటికీ , వెంటనే, యేసు తన పిలుపులో తీవ్రంగా పరీక్షింపబడ్డారు.  ఆయన 'నలువది దినములు ఆత్మ చేత అరణ్యములో నడిపింపబడి అపవాది చేత శోధింపబడుచుండెను' (లూకా 4:1-2). అయినప్పటికీ యేసు తనకివ్వబడిన పిలుపులో స్థిరంగా ఉండెను గనుక యేసు ఆత్మ బలముతో గలిలయకు తిరిగి వెళ్ళెను.

తరువాత ఏమి జరిగింది? యేసు తనకివ్వబడిన పరిచర్యను చేయడం ప్రారంభించారు. యేసు దేవుని చేత ఇవ్వబడిన పనిని సఫలం చేయుట ప్రారంభించారు. ఈ పరిచర్యను చేయుటకు యేసు తన జీవితంలో 30 ఏళ్ళు శిక్షణ పొంది, ఇప్పుడు ఆయనకివ్వబడిన పనిని నెరవేర్చడం మొదలు పెట్టారు. తన పరిచర్య మొదలుపెట్టిన మొదటి రోజుల్లో, ఒక సందర్భంలో 'ఆయన ఇతర సమీప గ్రామములలోను నేను ప్రకటించునట్లు వెళ్లుదము రండి; యిందునిమిత్తమే గదా నేను బయలుదేరి వచ్చితినని వారితో చెప్పెను' (మార్కు 1:38). తరువాత యేసు 'మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెననెను' (మార్కు 10:45).

ఇంకా ముందుకెళ్తే, యేసు తన పిలుపును లేక పరిచర్యను ఇతరులతో పంచుకున్నారు. మత్తయి 10 లో యేసు తాను నియమించిన 12 అపోస్తులులకు తన అధికారాన్ని పంచడం మరియు తన బదులు వారు ఈ పనిని ఎలా విస్తరింపజేయాలి అనే సూచనలను ఇవ్వడం చూస్తాం.

**ముగింపు**: యేసుకు తనకివ్వబడిన పిలుపు తెలుసు. నీ జీవితంపై వున్నా దేవుని పిలుపు నీకు తెలుసా? యేసుకు తన పిలుపు ధ్రువీకరింపబడటం మరియు పరీక్షింపబడటం కూడా జరిగాయి. కొంతవరుకు ఇతరుల నుంచి  నీ పిలుపు గురించిన ధృవీకరణ అర్థం చేసుకోవడం నీకు ప్రాముఖ్యమైనది. కాని అది పరీక్షింపబడుతుంది గనుక జాగ్రత్తపడు. దేవుడు పిలిస్తే, ఆయన సిద్ధం చేసి ఉంటారని గుర్తుంచుకో. యేసు తనకివ్వబడిన పిలుపును సఫలీకృతం చేసి, దేవునికి మహిమ తెచ్చి, మానవజాతికి రక్షణను అనుగ్రహించారు. ఇప్పటికే చేయకపోతే, నీ జీవితంపై ఉన్న

దేవుని పిలుపును గుర్తించి, ఆ పనిని నెరవేర్చడం ప్రారంభిస్తావా? నీ పిలుపును వ్యర్థం చేసుకోవద్దు. వచ్చే వారం దేవుని పిలుపును గుర్తించడం ఇంకా లోతుగా ఆలోచిద్దాం.

"తన రాజ్యమునకును మహిమ కును మిమ్మును పిలుచుచున్న దేవునికి తగినట్టుగా మీరు నడుచుకొనవలెనని మేము మీలో ప్రతివానిని హెచ్చ రించుచు, ధైర్యపరచుచు సాక్ష్యమిచ్చుచు, తండ్రి తన బిడ్డల యెడల నడుచుకొనురీతిగా మీలో ప్రతివానియెడల మేము నడుచుకొంటిమని మీకు తెలియును." (1 థెస్సలొనీకయులకు 2:11, 12)